# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 14 అక్టోబరు, 2025 | పేజీలు : 08


## రూ.15 లక్షల వ్యయంతో కటాక్ష పూర్ కాజ్ వే నిర్మాణం



2 లో

### జాతీయ స్థాయి టాలెంటోత్సవ్‌లో ప్రతిభ చాటిన

# ఆదర్శ విద్యార్థిని

### మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా బహుమతి



**ప్రజాపక్షం/కాటారం:** కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ విద్యార్థిని హైదరాబాద్ లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో ఆదివారం జాన్సన్ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన2025 వ సంవత్సరానికి గాను టాలెంటోత్సవ్‌లో భాగంగా నిర్వహించిన పప్పెట్ షో విభాగంలో అత్యుత్తమ ప్రతిభా చాటి విజేతగా నిలిచి మాజీ ఉప రాష్ట్రపతి వెకయ్య నాయుడు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి 2500 మంది విద్యర్థులు పాల్గొన్న జాతీయ స్థాయ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి గ్రామీణ ప్రాంతానిక చెందిన ఆదర్శ హైస్కూల్ 8 వతరగతి విద్యార్థిని సాత్విక విజేతగగా నిలవడం పట్ల మాజీ ఉప రాష్ట్రపతి వెకయ్య నాయుడు ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఎడ్యుకేషన్ ముఖ్య సలహాదారుడు రాంకమల్,ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు అకెళ్ల రాఘవేంద్ర,డాక్టర్ రాధా ప్రత్యేకంగా అభినందించారు.దేశవ్యాప్తంగా పట్టణాలలోని ప్రముఖ పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో జాతీయ స్థాయిలో విజేతగా నిలిచేలా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు బిఏ రావు,అక్బర్,లావణ్యలను ప్రోత్సహించిన తల్లిదండ్రులు కోమల,కుమార స్వామిలను ఆదర్శ విద్యా సంస్థల చైర్మెన్ జనగామ కరుణాకర్ రావు,కరస్పాండెంట్ కార్తీక్ రావు,ప్రిన్సిపల్ కృషితలు అభినందించి సన్మానించారు.ఆదర్శ విద్యార్థులను చదువుతో పాటు అన్ని రంగాలలో రాణించేలా తీర్చిదిద్దడం వల్లనే ఇలాంటి విజయాలు సాధ్యమౌతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో జాన్సన్ పబ్లికేషన్స్ ఎండి చంద్రశేఖర్, ప్రతినిధులు అనంత లక్ష్మి ,సాయిశాంత్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలంతా ఒకే కుటుంబ సభ్యులుగా పనిచేయాలి



### డిసిసి జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

**ప్రజాపక్షం/జనగామ:** కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు అందరు ఒకే కుటుంబ సభ్యులుగా కలిసికట్టుగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మూరి ప్రతార్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం జనగామ జిల్లా స్థాయి సమావేశం శామీర్ పేట సమీపంలోని ఉషోదయ పంక్షన్ హాల్‌లో జరిగింది. ఎఐసిసి, టిపిసిసి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడి ఎంపిక కోసం అభిప్రాయ సేకరణ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదని, సముద్రంలోని అలల మాదిరిగానే కొన్ని సమస్యలు వచ్చి పోతుంటాయన్నారు. మళ్లీ అందరం కలిసి పనిచేసేది పార్టీ కోసమేనని, పార్టీని గ్రామ స్థాయిలో విస్తరించడంతో పాటు వివిధ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించడం కోసమేనన్నారు. పార్టీని క్రమ శిక్షణ పద్ధతిలో నిలబెట్టడం కోసం ఏఐసిసి ఆధ్వర్యంలో అబ్జర్వర్లను నియమించి జిల్లా అధ్యక్షుల ఎంపికకు శ్రీకారం చుట్టిందని, ప్రజాస్వామ్య పద్ధతితో ఎవరైనా పోటీ చేసే అవకాశం ఉందన్నారు. జిల్లా స్థాయినే నాకుండా నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిలోనూ కమిటీలు ఏర్పాటు చేసి పార్టీని పటిష్ట పర్చాల్సిన అవసరం ఉందన్నారు. దేశం కోసం రాహుల్‌గాంధీ ఎంతో త్యాగం చేస్తున్నారని, ప్రజల సమస్యలను తెలుసుకోవడం కోసం కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేయడం జరిగిందన్నారు.

**ఈ నెలాకరులో లోగా కొత్త అధ్యక్షుల ఎంపిక :**ఈ నెలాకరు లోగా కొత్త అధ్యక్షుల ఎంపిక జరుగుతుందని ఏఐసిసి పరిశీలకులు శ్రీదేబాసిస్ పట్నాయక్ తెలిపారు. సోమవారం ఉషోదయ కన్వెన్షల్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో వారు టిపిసిసి పరిశీలకులు ఎండి ఆవేజ్, అరుణ్‌తో కలిసి మాట్లాడారు. మూడు రోజులుగా జనగామ జిల్లాలో నాయకుల నుండి ధరఖాస్తులు స్వీకరించడంతో పాటు

# రోడ్ల మరమ్మతులకు తక్షణ చర్యలు

### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**ప్రజాపక్షం / సంగారెడ్డి :** వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు తక్షణ చర్యలు ప్రారంభించాలని టెండర్ ప్రక్రియలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. ఆర్ అండ్ బి పంచాయతీ రాజ్ గిరిజన సంక్షేమ శాఖ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల వర్షాలకు దెబ్బతిన రోడ్ల మరమ్మతుకు తక్షణ చర్యలు చేపటాలని జిల్లాలో రోడ్డు రవాణా సౌకర్యాలు లేని గిరిజన తండాలకు వెంటనే రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పించాలని ప్రధాన రోడ్లలో ఆ గిరిజన తండాలు అనుసందానమయ్యేలా వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి లతో కలసి గిరిజన సంక్షేమ శాఖ పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కురిసిన వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులు ,కల్వర్టులు మట్టి రోడ్లను త్వరితగతిన మరమ్మతు చేసి రవాణా సౌకర్యాలకు ఇబ్బందులు కలుగ కుండా పునరుద్దరించాలని కలెక్టర్ సూచించారు. ఎస్టీ ఎస్‌డిఎఫ్ నిధులు సమర్థవంతంగా వినియోగించి రహదారి కనెక్టీవిటీ కల్పించాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా పంచాయతీ రాజ్ విభాగం నుండి మంజూరైన రహదారుల పనులకు టెండర్ ప్రక్రియలను వేగంగా పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు.పాడైపోయిన రోడ్లు కల్వర్స్ లకు ఉపాది హామీ పథకం కింద ప్రతిపాదనలు తీసుకుని తక్షణమే పనులు ప్రారంభించాలని సూచించారు. గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఆద్వర్యంలో జరుగుతున్నరహదారి నిర్మాత పనులనుకూడా సమీక్షించారు. గిరిజన తండాలకు రహదారి కనెక్టీవిటీ అన్ని ప్రధాన తండాలలో రహదారులు అందుబాటులోకి వచ్చేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటి వరకు పూర్తియిన పనులు కొనసాగుతున్న రోడ్ పనులపై వివారలను అధికారులు సమర్పించారు. ఈ సమీక్షలో పంచాయతీరాజ్, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆర్ అండ్ బి, డివిజనల్ ఇంజనీర్ గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగదిపతులు జిల్లా గ్రామీణాభివృద్ది అధికారులు పాల్గొన్నారు.



# గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో... వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం

**ప్రజాపక్షం/గజ్వేల్:**గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని, రోగులను గౌరవంగా చూడకపోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం, వైద్యులు, సిబ్బంది రోగుల పట్ల చూపుతున్న అహంకార ధోరణి పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోమవారం సిద్దిపేట ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా టెలికాం బోర్డు సభ్యులు కమ్మరి శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆయన గజ్వేల్ ఆసుపత్రిలో నెలకొన్న దుస్థితిని అడిషనల్ కలెక్టర్ కు వివరించారు. ప్రభుత్వ వైద్యులు తమ బాధ్యతను విస్మరించి, ప్రైవేట్ ఆసుపత్రులకు రోగులను పంపిస్తూ వ్యాపారం చేస్తున్నట్లు ఆరోపించారు. ఆసుపత్రి పరిసరాల్లో కొంతమంది ప్రైవేట్ ఆసుపత్రుల ప్రతినిధులు తిరుగుతూ మాయమాటలు చెప్పి రోగులను ప్రైవేట్ ఆసుపత్రులకు తరలిస్తున్నట్లు దృష్టికి తెచ్చారు. దీంతో ప్రభుత్వ ఆసుపత్రిపై విశ్వాసం సన్నగిల్లుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. గజ్వేల్ పట్టణంలో నకిలీ వైద్యులతో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు ఆసుపత్రులను నియంత్రించాలని, ఆకస్మిక దాడులు చేసి వారి అక్రమాలు బహిర్గతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నాయిని సందీప్, నాయకులు మచ్చ బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# రూ.15 లక్షల వ్యయంతో కటాక్ష పూర్ కాజ్ వే నిర్మాణం

హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్

కటాక్షపూర్ కాజ్ వే నిర్మాణం పై నేషనల్ హైవేస్, సాగునీటిపారుదల శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష

**ప్రజాపక్షం/హనుమకొండ** : వరంగల్ ములుగు ప్రధాన రహదారిలో ఉన్న కటాక్ష పూర్ కాజ్ వే నిర్మాణ పనులను రూ. 15 లక్షల వ్యయంతో చేపట్టను న్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో కటాక్ష పూర్ కాజ్ వే నిర్మాణానికి సంబంధించి సాగునీటి పారుదల, జాతీయ రహదారుల శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కటాక్ష పూర్ చెరువులోకి వరద నీరు ఎక్కడి నుండి వస్తుందని, కాజ్ వే నిర్మాణం చేపట్టడానికి నీటి ప్రవాహాన్ని ఆపేందుకు ఉన్న అవకాశాలు, తదితర అంశాలపై సాగునీటిపారుదల, జాతీయ రహదారుల శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. కటాక్ష పూర్ చెరువులోకి ఎగువ ప్రాంతంలో ఉన్న మల్లంపల్లి వైపు నుంచి నీరు వచ్చి చేరుతుందని, దీంతో చెరువులో నీరు ఎక్కువగా ఉండి కిందకు ప్రవహిస్తుందని సాగు నీటిపారుదల శాఖ అధికారులు కలెక్టర్ కు సమాధానం ఇచ్చారు. కటాక్ష పూర్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రతిరోజు చర్యలు చేపడుతున్నట్లు జాతీయ రహదారుల శాఖ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పైనుండి వస్తున్న వరద నీరు కారణంగా రహదారి దెబ్బతింటుందని పేర్కొన్నారు. కాజ్ వే నిర్మాణానికి ఎన్ని రోజుల సమయం పడుతుందని ఇరు శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ కటాక్ష పూర్ వద్ద ప్రధాన రహదారిపై ట్రాఫిక్ ఇబ్బందులు తప్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. నీటి ప్రవాహాన్ని మళ్లించడం ద్వారానే కాజ్ వే నిర్మాణ పనులు సాధ్యమవుతుందన్నారు. కాజు వే నిర్మాణం కోసం కటాక్ష పూర్ చెరువు పై నుండి వస్తున్న నీటి ప్రవాహాన్ని ఎలా కట్టడి చేయవచ్చునో సాగునీటి పారుదల శాఖ అధికారులు సమగ్ర వివరాలను అందజేయాలన్నారు. వీలైనంత తొందరగా కాజ్ వే నిర్మాణ పనులు పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జాతీయ రహదారుల శాఖ డిఈ కిరణ్ కుమార్, ఏఈ చేతన్, సాగునీటిపారుదల శాఖ డిఈ సునీత, ఏఈ వేణుగోపాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పిహెచ్‌డి పట్టా అందుకున్న దుర్గా భవాని



**ప్రజాపక్షం/ తొర్రూరు :** చెన్నై ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో తొర్రూరు పీఏసీఎస్ చైర్మన్, వరంగల్ జిల్లా డీసీసీబీ బ్యాంక్ డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాద్ కూతురు డాక్టర్ కాకిరాల దుర్గా భవాని పీహెచ్‌డీ పట్టాను అందుకున్నారు. ఈ పట్టాను కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి, విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా కాకిరాల హరిప్రసాద్ మాట్లాడుతూ తన కూతురు పీహెచ్‌డీ పట్టా అందుకోవడం గర్వకారణంగా ఉందన్నారు.

## ఎంపి ఈటలపై అసత్య ఆరోపణలు చేసిన వారిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

**ప్రజాపక్షం/ కమలాపూర్:**బిజెపి కమలాపూర్ మండల ప్రధాన కార్యదర్శి కొండం శ్రీనివాస్ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కమలాపూర్ పోలీస్ స్టేషన్ లో సిఐ హరికృష్ణ కు ఫిర్యాదు చేశారు. కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన మాట్ల రాజ్ కుమార్ దూషిస్తూ ఆయన వ్యక్తిగత, కుటుంబ ప్రతిష్టను దిగజార్చేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని ఆరోపించారు. బిజెపి నేతలు పాల్గొన్నారు.

## తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సెక్రటరీగా కిషన్



**ప్రజాపక్షం/కమలాపూర్:** హైదరాబాద్ ఏఐటియూసి రాష్ట్ర సురవరం సుధాకర్ రెడ్డి భవన్ లో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 5వ రాష్ట్ర మహాసభలు జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన పుల్ల కిషన్ ను రాష్ట్ర సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. పలువురు ఆయనకు పుష్ప గుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు.

## చెరువులు భూములు ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు

వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు



**ప్రజాపక్షం/పర్వతగిరి:** మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామంలోని పెద్ద చెరువు తూమును వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరిశీలించారు. పర్వతగిరి మండలంలోని అన్నారం పెద్ద చెరువు ఆదివారం కురిసిన అకాల వర్షాల కారణంగా చెరువులో నీటి మట్టం పెరిగి తూము పూర్తిగా మూసుకపోయి, వెనుక ఉన్న పంట పొలాలకు నీరు మునుగుతున్న విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్‌రాజ్ సోమవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన నీటి పారుదల శాఖాధికారులతో మాట్లాడి తూమును వెంటనే రిపేర్ చేయించి, చెరువుకు సంబంధించిన భూములను ఎవరైనా అక్రమంగా ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువును పరిరక్షించడం ప్రజలందరి బాధ్యత అన్నారు. ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

## గవాయ్‌పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

ఎమ్మార్పిస్, అలనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన



**ప్రజాపక్షం / జనగామ :**సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్‌పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గవాయ్‌పై దాడి చేయడాన్ని నిరసిస్తూ సోమవారం నల్లా జెండాలకు కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ, జనగామ కోర్టు న్యాయవాధి సాధిక్ అలీ మాట్లాడారు. గవాయ్‌పై దాడి దేశ ప్రజలపై, రాజ్యాంగం, దేశ సౌరబౌమాదికారంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. దళితులు ఉన్నత స్థానంలో ఉంటే బిజెపి దాని అనుబంధ సంఘాలపై ఆర్‌ఎస్‌ఎస్‌లు జీర్ణించుకోవడం లేదన్నారు. దేశ ప్రధాన న్యాయమూర్తిపైనే దాడి జరిగిందంటే ఇక ఎవరి రక్షణ ఉందో చెప్పాలన్నారు. రాజ్యాంగం వలనే ఈ దేశంలోని దళిత వర్గాలకు స్వేచ్ఛా, సమానత్వం లభించాయని, ఆర్‌ఎస్‌ఎస్ గుండాలు అది లేకుండా చేస్తున్నారన్నారు. దళితుల్ని పశువుల కంటే హీనంగా చూస్తూ ఇప్పుడు కూడా గతంలో లాగే ఊడిగం చేయాలని, చదువులకు దూరంగా ఉండాలనే నీచపు ఆలోచనలో అగ్రవర్ణాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాగళ్ల శ్రీహరి, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్, ఎంఎస్‌పి, విహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి కుమార్, బిర్రు నగేష్, సందెన రవీందర్, జేరిపోతుల సుదాకర్, బొట్ల మహేష్, గద్దం సోమరాజు, గువ్వల రవి, నిర్మాల భాష్కర్, చాడ ఏలీయా, పాకాల కుమార్, కంతి రాము, గుద్రం శాంసన్ పాల్గొన్నారు.

## ప్రకృతి విపత్తులపై అవగాహన కలిగి ఉండాలి

**ప్రజాపక్షం/ తొర్రూరు :** ప్రకృతి విపత్తులపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మేరా యువ భారత్ జిల్లా యూత్ కో ఆర్డినేటర్ బానోతు వీరన్న నాయక్ అన్నారు. మేరా యువ భారత్, సన్ రైజర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని వెంకటేశ్వర ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రపంచ విపత్తు కుదింపు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీరన్న నాయక్ మాట్లాడుతూ కాలనుగుణంగా ప్రకృతి విపత్తులు సంభవిస్తున్నప్పటికీ వాటి తీవ్రతను తగ్గించడంలో భారత్ అనుకూల చర్యలు చేపడుతుందన్నారు. విపత్తుల ప్రభావాన్ని నివారించడానికి, వాటి నుంచి కోలుకునేలా చేపట్టే చర్యల్లో యువత, విద్యార్థులు భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జాటోతు రమేశ్, వైస్ ప్రిన్సిపాల్ అశోక్, డైరెక్టర్ భూక్య శ్రీనివాస్, మచ్చ సాగర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారులు నిర్లక్ష్యంవహిస్తే చర్యలు తప్పవు

**ప్రజాపక్షం/మహబూబాబాద్:**చివరి ఆయుకట్ట వరకూ సాగునీరు అందించడంలో నీటిపారుద శాఖ అధికారులు శ్రద్ధ పెట్టాలని, నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ ఇరిగేషన్ అధికారులకు హెచ్చరించారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతులకు చివరి ఆయుకట్టు వరకూ సాగునీరు అందించి రైతు సంక్షేమ కోసం వ్యవసాయాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న కృషిని రైతుల్లోకి తీసువెళ్ళాలని ఆదేశించారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్ వరస రివ్యూలు నిర్లహిస్తూ అధికారులను ఎలర్ట్ చేశారు. ఇరిగేషన్ సూపరింటెండెంట్ ఇంజనీయర్ రామకృష్ణ, ఈఈ వీరస్వామి,ఈఈ అప్పయ్య, ఏఈఈ శ్రావణి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తలంతా ఒకే కుటుంబ సభ్యుడిగా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అభిప్రాయాలు సేకరించామన్నారు. సంఘటన్ సృజన్ అభియాన్‌లో భాగంగా అన్ని నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వయించి పోటీ చేయాలనుకునే వారి నుండి ధరఖాస్తులు స్వీకరించామన్నారు. జిల్లా అధ్యక్షుడిగా పోటీ చేసే వారు కనీసం ఐదేండ్ల ముందు నుండి కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఎఎంసి ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి, కంచె రాములు, వేమళ్ల సత్యనారాయణరెడ్డి, బడికె ఇందిర, బొట్ల నర్సింగరావు, సిహెచ్ రాజమౌళి, అర్జుల సుధాకర్‌రెడ్డి, గంగం నర్సింహ్మారెడ్డి, లింగాల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/రాయపర్తి:** హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం మండల తహసీల్దారు శ్రీనివాస్ ఆదేశాల మేరకు రాయపర్తిలోని వరంగల్..ఖమ్మం జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న సర్వే నంబరు 52 ప్రభుత్వ భూమిలో ప్రభుత్వం మంజూరుచేసిన జర్నలిస్టుల డబుల్ బెడ్‌రూమ్‌ల ముందు ఉన్న బోర్డును సోమవారం ఆర్ఐ చంద్రమోహన్ తొలగించారు. ఈ సందర్భంగా ఆర్ఐ మాట్లాడుతూ.. సర్వే నంబరు 52లోని ప్రభుత్వ భూమిని ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందుతాగి యువకుడు ఆత్మహత్యాయత్నం

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** మేనమామ తన కూతురుతో పెళ్లి చేస్తానని చెప్పి ఇప్పుడు వేరొకరితో నిశ్చితార్థం చేయడంతో ఓ యువకుడు సోమవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం బొల్లోనిపల్లి గ్రామానికి చెందిన మహేందర్ సెల్ఫీ వీడియో తీసుకుని పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నం చేసాడు. యువకుడు తీసుకున్న సెల్ఫీ వీడియోలో తనపై మేనమామ కుమారస్వామి దొంగతనంతో పాటు అతని పెద్ద కూతురు మరొకరితో వెళ్లిపోతే ఆ నింద తనపై వేసారని వాపోయాడు. తనను మానసిక వేదనకు గురిచేసి ఈ పరిస్థితి రావడానికి తన మేనమామ, మరదలే కారణమని పురుగుల మందు తాగాడు. గ్రామస్తులకు సెల్ఫీ వీడియో పంపించగా అతన్ని అక్కడ నుండి ములుకనూరులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం మహేందర్ చికిత్స పొందుతున్నట్లు స్థానికులు తెలిపారు.

## జిల్లా ఉత్తమ క్లబ్‌గా తొర్రూరు లయన్స్‌క్లబ్‌కు టాప్ ఫర్మార్మెన్స్ అవార్డు



**ప్రజాపక్షం/ తొర్రూరు :** సేవా కార్యక్రమాల నిర్వహణలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని తొర్రూరు లయన్స్ క్లబ్ మేటి క్లబ్‌గా నిలిచింది. ఉమ్మడి జిల్లాలోని 77క్లబ్‌లలో ఉత్తమ పనితీరు కనబరిచన క్లబ్‌గా తొర్రూరు లయన్స్ క్లబ్ నిలిచింది. తాజాగా హనుమకొండలో లయన్స్ క్లబ్ త్రైమాసిక పురస్కారాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచిన తొర్రూరు లయన్స్ క్లబ్ ఫస్ట్ బెస్ట్ టాప్ ఫర్మార్మెన్స్ పురస్కారం అందుకుంది. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ సూర్నం రామనర్సయ్య ఆధ్వర్యంలో మూడు నెలల్లో 300పై చిలుకు సేవలు అందించినందుకు తొర్రూరు క్లబ్‌కు ఈ పురస్కారం దక్కింది. ఎల్సీఐఎఫ్ ఏరియా ప్రతినిధి దీపక్ భట్టాచార్య, జిల్లా గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, ఉప గవ్నర్లు నరహరి సుధాకర్‌రెడ్డి, పుట్ట హరికిషన్‌రెడ్డి, మాజీ గవర్నర్లు డాక్టర్ కుందూరు రాజేందర్‌రెడ్డి, తమ్మెర లక్ష్మి నర్సింహారావుల సమక్షంలో డాక్టర్ రామనర్సయ్య పురస్కారాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్యాట్ డాక్టర్ పి.కిరణ్ కుమార్, జిల్లా ఎవల్యూషన్ చైర్మన్ రేగూరి వెంకన్న, డాక్టర్ శారద, రీజియన్ చైర్మన్ దామెర సరేశ్, జోన్ చైర్మన్ చిదురాల నవీన్, ఫాస్ట్ ప్రెసిడెంట్ మాదారపు వేణుగోపాల్, క్లబ్ సెక్రటరీ ముదుపు రవీందర్‌రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బోనగిరి శంకర్, క్లబ్ ఫాస్ట్ సెక్రటరీ తమ్మి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించాలి

ప్రజాపక్షం / జనగామ: ధాన్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులకు పిలుపునిచ్చారు. సోమవారం ధాన్యం కొనుగోళ్లు, సీజనల్ వ్యాధులపై అదనపు కలెక్టర్లు పింకేషన్‌కుమార్, బెన్‌షాలోమ్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లను మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పర్యవేక్షించాలన్నారు. సీజన్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, ఫీవర్ సర్వే చేపట్టి వైద్య పరీక్షలు చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ముందస్తుగా సమావేశాలు ఏర్పాటు చేసి వైద్య సిబ్బందిని అప్రమత్తం చేయాలని, ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఆర్‌డిఓలు గోపిరాం, వెంకన్న, డిఆర్‌డిఓ వసంత పాల్గొన్నారు.

**ప్రజల విజ్ఞప్తులను వేగంగా పరిష్కరించాలి :** ప్రజల నుండి వచ్చే విజ్ఞప్తులను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం జరగగా



ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు. లింగాలఘనపురం మండలం నెల్లుట్ల గ్రామానికి చెందిన విశ్రాంత అధ్యక్షులు నడిగోటి సోమయ్య సర్వే నెంబర్ 263 పట్టా భూమిలో 25 ఎకరాలు ఉందని, 1938లో వర్షపు నీరు చెరువుకు వెళ్లెందుకు నీటిపారుదల శాఖ పంట కాల్వ నిర్మించిదని, ప్రస్తుతం శివరాత్రి ఐలయ్య అనేక వ్యక్తి దౌర్జన్యంగా రాళ్ల పాతి వర్షపు నీరు చెరువులోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారన్నారు. జనగామ మండలం చౌడారం గ్రామానికి చెందిన ముక్క రాజయ్య తన తండ్రి పేరుతో ఉన్న భూమి సర్వే నెంబర్ 10/79లో 1.20 ఎకరాల భూమిని వారసత్వంగా పట్టా మార్పిడి చేసి ఇవ్వాలన్నారు. వీటిని వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ గ్రీవెన్స్‌లో ఆర్‌డిఓలు గోపిరాం, డిఎస్ వెంకన్న, డిఆర్‌డిఓ వసంత, గృహనిర్మాణ శాఖ అధికారి మాత్యునాయక్,మున్సిపల్ కమిషనర్‌మహేశ్వర్‌రెడ్డిపాల్గొన్నారు.

**సిపిఆర్‌తో గుండెకు రక్షణ :** గుండెపోటు వచ్చిన వ్యక్తులను రక్షించేందుకు సిపిఆర్‌పై ప్రత్యేక శిక్షణ పొందాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జాతీయ వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సిపిఆర్ కార్యక్రమంపై అదనపు కలెక్టర్ పింకేషన్‌కుమార్, బెన్‌షాలోమ్‌తలో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ నెల 13 నుండి 17 వరకు జాతీయ స్థాయిలో చేపట్టిన సిపిఆర్ శిక్షణ కార్యక్రమంపై రాష్ట్ర వ్యాప్త అవగాహన చేపట్టినట్లు తెలిపారు. ఆకస్మికంగా గుండెపోటుకు గురైన వారిని సిపిఆర్‌తో ఎలా రక్షించుకోవచ్చో సంబంధిత విక్షకులు ప్రత్యక్షంగా చూపించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ గోపిరాం, డిఎస్ వెంకన్న, డిఆర్‌డిఓ వసంత, వైద్య ఆరోగ్య శాఖ అధికారి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా విజయ్‌కుమార్

ప్రజాపక్షం/నెక్కొండ: తెలంగాణ పెరిక కుల సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా వరంగల్ జిల్లా నెక్కొండకు చెందిన సీనియర్ జర్నలిస్టు గటిక విజయ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం కోకాపేటలోని పెరిక కుల ఆత్మగౌరవ భవనంలో జరిగిన రాష్ట్ర సమావేశంలో వివిధ జిల్లా నుంచి హాజరైన ప్రతినిధులు విజయ్‌కుమార్‌ను ఏగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా విజయ్‌కుమార్ గతంలో తెలంగాణ సీఎం పీఆర్వోగా, అనేక పత్రికలు, న్యూస్ ఛానళ్లలో జర్నలిస్టుగా సేవలందించారు. ప్రస్తుతం ఐ న్యూస్ ఛానల్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా గటిక విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. పెరిక సమాజాభివృద్ధి, ఆత్మ గౌరవ పరిరక్షణ దిశగా కృషి చేస్తానని, విద్య, ఉపాధి, సామాజిక సమానత్వం కోసం సంఘం తరపున చురుకైన చర్యలు చేపడతానన్నారు. ఆత్మగౌరవ భవన కమిటీ చైర్మన్‌గా సుందరి భాస్కర్ ఎన్నికయ్యారు. సమావేశంలో అన్ని జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెక్కొండ మండలంలోని పత్రికా విలేఖరులు గిరగాని శ్రీనివాస్, దేసు లక్ష్మణ్, కుడికాల సుధాకర్ తదితరులు గటిక విజయ్‌కుమార్‌ను అభినందించారు.

# సైన్స్ నాటక పోటీల్లో సెయింట్‌మేరిస్ సత్తా

ప్రజాపక్షం/గోవిందరావుపేట:జిల్లా స్థాయి సైన్స్ నాటక పోటీల్లో సెయింట్ మేరీస్ హై స్కూలు విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరచి మొదటి స్థానం సాధించారు ఈ విజయంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై పాఠశాల పేరు గర్వంగా నిలిపారు విజేత విద్యార్థుల ను జిల్లా సైన్స్ విధ్యాధికారి అప్పాని జయదేవ్ మండల విద్యాధికారి గొంది దివాకర్ పాఠశాల ప్రతినిధి స్టీఫన్ రెడ్డి ఉపాధ్యాయులు సుప్రియ శ్రవణ్ స్వయంగా అభినందించారు విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్‌ఆధారిత నాటకం ప్రేక్షకులను అకట్టుకుంది శాస్త్రీయ అవగాహన తో పాటు స్రజనాత్మకతను మిళితం చేస్తూ వారు అందించిన సందేశం అందరిని మెప్పించింది రాష్ట్ర స్థాయిలో కూడా విజయం సాధించాలని అధికారులు విధ్యార్థులను ప్రోత్సహించారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి తీవ్ర పోటీ

## మండలం నుండి ఇద్దరు సీనియర్ నేతలు

ప్రజాపక్షం/మహదేవపూర్: జయశంకర్ జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్ష పదవికి నాయకుల నుండి తీవ్రమైన పోటీ నెలకొంది.ఈ నేపథ్యంలో జయశంకర్ జిల్లా మహదేవపూర్ మండలం నుండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్బర్ ఖాన్ జిల్లా అధ్యక్ష పదవికి సోమవారం దరఖాస్తు చేసుకున్నారు. ఇదేకాక జిల్లాలోని వివిధ మండలాల నుండి పలువురు నాయకులు అధ్యక్ష పదవి దక్కించుకునే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పై చేయి సాధించడమే లక్ష్యంగా చేస్తున్న కసరత్తులో భాగంగా జిల్లా అధ్యక్ష పదవి ఎంపిక ఆసక్తికరంగా మారింది.ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక పార్టీ బలోపేతమే లక్ష్యంగా నాయకులను ఎంపిక చేస్తున్న క్రమంలో పార్టీలో నాయకుల సీనియారిటీ గతంలో పార్టీ బలోపేతానికి చేసిన కృషి,పనితీరును పరిగణలోకి తీసుకుని రాబోయో ఎన్నికల్లో సత్తా చాటేలా బాధ్యతతో నాయకులను సమన్వయం చేసే సమర్థత,పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓటర్లను ప్రభావితం చేసే అంశాలను పరిగణలోకి తేసుకుంటున్నట్లు తెలుస్తోంది.

**పోటాపోటీగా నేతల ప్రయత్నాలు**

జిల్లా కాంగ్రేస్‌పార్టీ అధ్యక్ష పదవికి జిల్లాలోని నాయకులు పోటాపోటీగా చేస్తున్న ప్రయత్నాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వంలో,రాజకీయాల్లో మంథని నియోజకవర్గానికి ప్రత్యేక పాత్ర ఉంది.మంథని నియోజక వర్గం అటు పెద్దపల్లి,ఇటు భూపాలపల్లి జిల్లాలలో ఉండడం మంథని నియోజకవర్గానికి రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రాతినిధ్యం వహించడంతో పాటు.టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా దుద్దిళ్ల శ్రీను బాబు పదవిలో ఉండడంతో వారి ఆశీస్సులతో మహాదేవపూర్ మండలానికి చెందిన చల్ల తిరుపతి రెడ్డి,అక్బర్ ఖాన్‌కు కలిసొచ్చే అంశంగా మారింది.దీంతో గత మూడు దశాబ్దాలుగా రాజకీయంగా,ప్రజా ప్రతినిధులుగా అనుభవం ఉన్న సీనియర్ నాయకులైన చల్ల తిరుపతి రెడ్డి,అక్బర్ ఖాన్ దరఖాస్తు చేసుకోవడంతో అధ్యక్ష పదవికి తగ్గ అర్హతలు వీరిరువురికి ఉన్నాయని వీరి అనుభవం మహాదేవపూర్ మండలానికి,కాంగ్రేస్ పార్టీకి బలంగా మారి అభివృద్ధి దిశగా కృషి చేస్తారని రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,శ్రీనుబాబు వీరిలో ఎవరికి అవకాశం కల్పించినా మండలంలో అభివృద్ధికి జరుగుతుందని మండల వ్యాప్తంగా చర్చలు సాగుతున్నాయి.

# ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు..

ప్రజాపక్షం/కన్నాయిగూడెం:కన్నాయిగూడెం మండలానికి చెందిన కొయ్యల సమ్మయ్య ఇటీవల గత వారం రోజుల నుండి జ్వరం రావడంతో స్థానిక ప్రభుత్వ హాస్పటల్‌లో చూపించుకోగా సీరియస్‌గా ఉందని బుధవారం ఉదయం ఏటూరునాగారం పంపిచగా అక్కడ నుండి వరంగల్ ఎంజిఎం హాస్పటల్‌కు పంపించారు. కాగా గురువారం ఉదయం పరీక్షలు చేయగా లివర్ ఇన్‌ఫెక్షన్, మూత్రం ఇన్‌ఫెక్షన్, కిడ్నీ పాడయ్యిందని వైద్యులు తెలిపారు. ఎమర్జెన్సీ వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్‌కు తీసుకు వెళ్ళాలని వైద్యులు తెలుపగా ప్రస్తుతం హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్‌లో ఉన్నారు. కనీస చేతి ఖర్చులకు కూడా డబ్బులు లేని పరిస్థితుల్లో నిరుపేద కుటుంబానికి చెందిన సమ్మయ్యను ఆదుకోవాలని భార్య పార్వతి దాతల ఆదుకోవాలని వేడుకున్నారు. దాతలు ఎవరైనా సహాయం చేయాలంటే 8332837148 నెంబర్‌కు ఫోన్‌పే, గూగుల్ పే చేయాలని అభ్యర్థించారు.

# 18న జరిగే తెలంగాణ బంద్‌ను విజయవంతం చేయండి

## బిసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ

ప్రజాపక్షం/గూడూరు: బీసి రిజర్వేషన్లన్ జరిగిన కుట్రపై వ్యతిరేకంగా ఈ నెల 18 న జరిగే తెలంగాణ బంద్‌ను విజయవంతం చేయాలని బీసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటి పిలుపునిచ్చారు.సోమవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో బీసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జాక్) సమావేశం జరిగింది.ఈసమావేశానికి బీసి సంఘాల రాష్ట్ర నాయకులు కుమారస్వామి కట్ల విష్ణు హాజరై మాట్లాడుతూ 18 న జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు పాల్గొన్ని స్వచ్చందంగా బంద్ పాటిస్తూ విజయవంతం చేయాలని అన్నారు.ఒక రోజు ముందస్తు 17వ తేదీన విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.ఈసమావేశానికి బీసీ కుల సంఘాల ఉద్యోగ సంఘాలు బీసి మేధావులు వృత్తి సంఘాలు బీసి ప్రజాప్రతినిధులు యువతి యువకులు బిసి రైతులు అందరూ బీసీ ప్రజానీకం పాల్గోనాలని కోరారు.బీసి కులాలు ఒక గోంతుగా రావాల్సిన సమయం అసన్నమైందని విద్యా ఉద్యోగాలు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ కోసం మండల వ్యాప్తంగా జరిగే ర్యాలీ మహా ధర్నా జాతీయ 365 రహదారి నిర్బంధం చేయడానికి అందరూ కలిసి రావాలనీ పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో బీసి జిల్లా మండల నాయకులు గుర్రపు యాకాంబరం గుండెబోయిన మల్లేష్ నూకల ఉపేందర్ బ్రహ్మచారి దేవేందర్ చారి చిర్రబోయిన కుమార్ మండల ఉపేందర్ రాసమల్ల యాకయ్య పాంబమూర్తి బత్తుల లక్ష్మణ్ తదితరులు పాల్గోన్నారు.

# పిడుగు పాటుకు పాడి గేదెల మృతి

ప్రజాపక్షం/నెక్కొండ: మండలంలో ఆదివారం రాత్రి ఉరుములు మెరుపులతో కురిసిన భారీ వర్షం కురిసింది. దీంతో మండలంలోని చంద్రుగొండ గ్రామానికి చెందిన దాసరి సంపత్‌కు చెందిన రెండు పాడిగేదెలు మృతిచెందాయి. ప్రభుత్వం దాసరి సంపత్ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# అంతరాయం లేకుండా మెరుగైన విద్యుత్ అందించాలి

## ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్



ప్రజాపక్షం/మహబూబాబాద్:వినియోగదారులకు అంతరాయం లేకుండా మెరుగైన విద్యుత్ అందించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ ఆదేశించారు. సోమవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ భూక్యా మురళీ నాయక్ విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో అందిస్తున్న విద్యుత్ సరఫరా పరిస్థితులు, లో వోల్టేజ్ సమస్యలు, ట్రాన్స్‌ఫార్మర్ గురించి, విద్యుత్ అంతరాయాల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు వంటి అంశాలపై ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ప్రతినిధులు తెలియజేసిన సమాచారాన్ని అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి నివేదిక ఆందజేసి సమస్యలు పరిష్కరించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా, సాంకేతిక కారణాలు లేకుండా చూడలని, విద్యుత్ అంతరాయం జరిగితే క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న విద్యుత్ శాఖ అధికారులపై చర్యలు తప్పవని, ప్రజానీకానికి మెరుగైన విద్యుత్ సరఫరా చేసేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# క్యాటిరింగ్ బిల్లు చెక్కును దుర్వినియోగం చేశారంటూ జిల్లా కలెక్టర్ ఫిర్యాదు

## కాంట్రాక్టర్ ఎండి సల్మాన్

ప్రజాపక్షం/గూడూరు: మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలో క్యాటరింగ్ టెండర్ బిల్లు చెక్కును తనకు తెలియకుండా వేరే వారి పేరుతో విత్‌డ్రా చేశారంటూ కాంట్రాక్టర్ మహమ్మద్ సల్మాన్ జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ను కలిసి ఫిర్యాదు చేశారు. మహబూబాబాద్ పట్టణానికి చెందిన సల్మాన్ గూడూరు మహాత్మ జ్యోతిరావుపూలే బాలికల పాఠశాలలలో 2024–2025 విద్యా సంవత్సరానికి క్యాటరింగ్ టెండర్ కాంట్రాక్టర్‌గా పని చేశారు. విద్యాసంవత్సరం పూర్తయ్యే వరకు విధి నిర్వర్తించినప్పటికి 75000 రూపాయలు ఇఎండి మొత్తాన్ని ఇప్పటికీ ఇవ్వలేదని ఆయన తెలిపారు.ఏప్రిల్ నెల బిల్లుకు సంబంధించిన చెక్కును తమకు తెలియకుండానే పాఠశాల ప్రిన్సిపాల్ వేరే వ్యక్తి పేరుతో రాయించి విత్‌డ్రా చేసుకున్నారని మార్చి వరకు బిల్లులు తమ పేరుతో ఇచ్చారని ఏప్రిల్ బిల్లు మాత్రమే ఇలా దుర్వినియోగం చేశారని సల్మాన్ ఆ వేదన వ్యక్తం చేశారు. తన బిల్లును అన్యాయంగా విత్‌డ్రా చేసిన పాఠశాల ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలని అన్నారు.తమకు రావసిన డబ్బులు వెంటనే ఇప్పించాలని కలెక్టర్ కోరారు.

# బిసిలు సంఘటితంగా పోరాడాలి

ప్రజాపక్షం/తరిగొప్పుల: ప్రభుత్వం 42శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామని జీవో విడుదల చేసి అది అమలు అయ్యేలా రిజర్వేషన్ సాధించేలా సంఘటితంగా పోరాడాలని బీసీ సంఘాల నాయకులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బీసీ నాయకుడు చిలువేరు లింగం మాట్లాడుతూ రాజకీయాల అతీతంగా బీసీ సంఘాలు సమిష్టిగా కృషి చేస్తేనే రిజర్వేషన్ దక్కుతుందని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన విధంగా 42శాతం బీసీ రిజర్వేషన్ సాధించేవరకు సంఘటితంగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. 56శాతం ఉన్న బీసీ జనాభాకు 42శాతం కావాలని అగ్రకుల నాయకులు కోర్టులను అడ్డం పెట్టుకుని రిజర్వేషన్లు దక్కకుండా చేస్తున్నారని బీసీ కులాల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసే విధంగా అగ్రకుల నాయకులు ప్రవర్తిస్తున్నారని దీన్ని సహించేది లేదన్నారు.బీసీల సత్తా ఏంటో చూపిస్తామని, స్థానిక సంస్థలలో 42శాతం రిజర్వేషన్లు, విద్యా ఉద్యోగాల్లో కూడా42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తాళ్లపెల్లి పోచయ్య, అమీర్ శెట్టి వెంకటరాజయ్య, బూస యాదగిరి, బత్తిని సురేందర్, వెంకటేశ్వర్లు, నేతల సత్తయ్య, ఎదునూరి నరసింహులు, సుంకరి నరసింహులు, కొమురయ్య, అంజయ్య, రవి, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభించిన హనుమంత్ రెడ్డి




ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి పరిధిలోని నందనవనం కాలనీ 19వ డివిజన్ లలో రోడ్డు పూర్తిగా పాడువటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి.సిసి రోడ్డు కొరకు మున్సిపల్ ఫండ్స్ మంజూరు చేయించి నూతన సిసిరోడ్డు ప్రారంభించారు. డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ కొలన్ జీవన్ రెడ్డి, కొలన్‌బాల్‌రెడ్డి,రాజేంధర్,జిత్తుపాల్గొన్నారు.

# అధిష్ఠానం నిర్ణయం మేరకే డిసిసి అధ్యక్షుడి ఎంపిక



ప్రజాపక్షం/నర్సాపూర్:కర్తలు అధ్యక్షుడు ని యామకం కోసం అభిప్రాయాలను అధిష్టానానికి పంపడం జరుగుతుందన్నారు. అధిష్టానం నిర్ణయం మేరకే డిసిసి అధ్యక్షుడి ఎంపిక జరుగుతుందని ఆమె తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బ లోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆమే సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, కాం గ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌ డ్, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లు రాజు యాదవ్, వెంకట్ రామ్ రెడ్డి, ఆ యా మండల పార్టీల అధ్యక్షులు మల్లేశం, సు దర్శన్ గౌడ్, శ్రీనివాస రావు, కృష్ణ, మల్లేష్ గౌ డ్, నాయకులు నవీన్ గుప్త ,కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా మాధవ రెడ్డి నియోజకవర్గంలోనికాంగ్రెస్‌ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించిన డిఎల్‌పిఒ



ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ రికార్డులను డిఎల్పిఓ సురేష్ బాబు సోమవారం ఆకస్మిత తనిఖీ చేశారు. రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో పారిశుద్ధం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలనీ గ్రామ కార్యదర్శి నరసింహులుకు సూచించడం జరిగిందన్నారు. నీటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు.

# పార్టీ కోసం పనిచేసే నాయకులకు సముచిత స్థానం




ప్రజాపక్షం/కౌడిపల్లి;మెదక్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో భాగంగా సోమవారం మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలోని సారా అనంతరామ గౌడ్ ఫంక్షన్ హాల్ లో సంఘటన్ సృజన్ అభియాన్ తెలంగాణ కార్యక్రమంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఉత్తరాఖండ్ మహిళా అధ్యక్షురాలు, ఎఐసిసి అబ్జర్వర్ జ్యోతి రౌతేలా, రాష్ట్ర పర్యవేక్షకులు నసీర్ అహ్మద్,పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలలో నుండి ప్రజానాయకులను ఎంపిక చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన ఉద్దేశ్యంతో ప్రతి జిల్లాలో స్థానిక నాయకులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకొని. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి ఆసక్తి గలవారు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు అని అన్నారు. ప్రతి నాయకుడితో వ్యక్తిగతంగా చర్చించి, వారి అభిప్రాయాలను టిపిసిసి, ఎఐసిసికి పంపుతాము అని. ఈ విధానంతో పార్టీ అంతర్గత ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది అని పేర్కొన్నారు. పారదర్శక ఎన్నిక కోసం నర్సాపూర్ నియోజకవర్గంలో అన్ని స్థాయిల కార్యకర్తల నుంచి వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. మండల, బ్లాక్, జిల్లా స్థాయిలో కార్యకర్తల అభిప్రాయాలు సేకరించి అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలను సందర్శిస్తున్నాము అని అన్నారు. పార్టీ కోసం పని చేసే నాయకులకు సముచిత న్యాయం ప్రాదాన్యం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ జగదీశ్ వరలక్ష్మి ,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజి రెడ్డి, నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సుహాసిని రెడ్డి, మండల అధ్యక్షుడు పట్లోరీ శ్రీనివాస్ రావు నియోజకవర్గం, మండలాల నాయకులు పాల్గొన్నారు.

# సమాచార హక్కుచట్టాన్ని పరిరక్షించుకుందాం

## డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాసి సంజీవ్ పిలుపు



ప్రజాపక్షం/నిజాంపేట్ :సమాచార హక్కు చట్టం, 2005 (ఆర్టిఐ) అనేది ప్రభుత్వ రంగ సంస్థల నుండి సమాచారం పొందడానికి పౌరులకు అధికారాన్నిచ్చే ఒక చట్టం ఈ చట్టం వచ్చి 20 సంవత్సరాలు పూర్తవుతున్న ఈ నెల 5 నుండి జరుగుతున్న వారోత్సవాలలో బాగంగా డిబిఎఫ్ ఆధ్వర్యంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాసి సంజీవ్ సోమవారం నిజాంపేట మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ప్రచార యాత్రను ప్రారంభించరన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యకలాపాలలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని ప్రోత్సహిస్తూ అవినీతిని అరికట్టడానికి సహాయపడుతుందన్నారు. ఈ చట్టం ప్రకారం, భారతీయ పౌరులు ప్రభుత్వ సంస్థల వద్ద ఉన్న సమాచారాన్ని, రికార్డులను కోరవచ్చు. ఈ చట్టం వినియోగదారులకు సాధికారతను కల్పించి, ప్రజాస్వామ్య పాలనను బలోపేతం చేస్తుందన్నారు. సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ప్రకారం, ప్రతి భారత పౌరుడు ప్రభుత్వ సంస్థల నుండి సమాచారాన్ని పొందే హక్కును కలిగి ఉంటాడన్నారు. ఈ చట్టం ద్వారా ప్రభుత్వాల పనితీరులో బహిరంగత, జవాబుదారీతనం పెరుగుతూ సమాచారం సులభంగా అందుబాటులో ఉండటం వల్ల అవినీతిని అరికట్టడానికి ఈ చట్టం ఒక ముఖ్య సాధనమన్నారు. పౌరులు లిఖితపూర్వకంగా సమాచారాన్ని కోరుతూ అభ్యర్థన చేయాలన్నారు. సాధారణంగా సమాచారాన్ని 30 రోజులలోపు అందించాలి, కొన్ని అత్యవసర సందర్భాలలో 48 గంటలలోపు అందించాలన్నారు. కేంద్రంలో సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్ (సిఐసి), రాష్ట్రాలలో రాష్ట్ర సమాచార కమిషన్లు ఈ చట్టాన్ని అమలు చేస్తాయన్నారు. సమాచార హక్కు చట్టాన్ని నిరుగార్చటానికి మరొక చట్టాన్ని తిసుకొచ్చి ప్రజల దగ్గర కు వస్తున్న సమాచారాన్ని దూరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. ఈ కుట్రలకు వ్యతిరేకంగా పౌర సమాజం స్పందించి తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజు రెడ్డి, ఏపీవో శ్రీనివాస్, తోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్ ట్రెజరీ కార్యాలయాన్ని ఏర్పాటుకు కలెక్టర్‌కు వినతి



ప్రజాపక్షం/అల్లాదుర్గం:సబ్ డివిజన్ కేంద్రమైన అల్లాదుర్గంలో నూతన సబ్ ట్రెజరీ కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ అల్లాదుర్గం అసెంబ్లీ నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు కంచరి బ్రహ్మం సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలోని మండలాలైన రేగోడు, పెద్ద శంకరంపేట్, అల్లాదుర్గం మండలాల ప్రజలు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, జీతభత్యాలు, పనులకు సంబంధించి పనులు కోసం 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న మెదక్ వెళ్లవలసి వస్తుందని వ్యయ ప్రయాసలతో వారు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు, ఉమ్మడి మెదక్ జిల్లా ఉన్నప్పుడు 20 కిలోమీటర్ల పరిధిలో ఉన్న జోగుపేట ట్రెజరీ కార్యాలయం ఉండేదని, జిల్లాల పునర్విభజన లో భాగంగా మెదక్ జిల్లా ఉన్న ఈ మండలాలకు కేందంగా అల్లాదుర్గంలో ప్రభుత్వం సబ్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేసిందని దీనిలో భాగంగా సీఐ, పంచాయతీ రాజ్, నీటిపారుదల, ఐసిడిఎస్, ఉద్యాన, కోఆపరేట్ క్లస్టర్, ఉప కార్య నిర్వాహక కార్యాలయాలు కొనసాగుతున్నాయని, గత కొన్ని సంవత్సరాలుగా ఎస్ టి ఓ కార్యాలయం కోసం ప్రజా ప్రతినిధులు, ఉద్యోగులు కోరుతున్న ఇప్పటివరకు ఏర్పాటు కాలేదని, దీంతో పరిపాలన సౌలభ్యం, పనులలో జాప్యం, విపరీతమైన ప్రయాణ ఖర్చుల వలన ప్రజలు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రిటైర్డ్ ఉద్యోగులు, మహిళలు, వృద్ధులను దృష్టిలో పెట్టుకొని వెంటనే ప్రభుత్వం అల్లాదుర్గంలో ఎస్టిఓ కార్యాలయం ఏర్పాటుచేసి తగు న్యాయం చేయాలని కోరారు.

# పోలీస్ కళాబృందంతో విద్యార్థులకు 'మేలుకొలుపు' అవగాహన



ప్రజాపక్షం/అల్లాదుర్గం:మెదక్ జిల్లా మేలుకొలుపు పోలీస్ కళా బృందం జిల్లా కార్యదర్శి సురేందర్ ఆధ్వర్యంలో సోమవారం అల్లాదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్ నివారణ, సైబర్ నేరాలపై అవగాహన ,రోడ్డు భద్రత, బాల్య వివాహాల నివారణ, గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సత్తయ్య, అధ్యాపకులు తుకారం, నరసింహారెడ్డి, శ్యామ్ రావు, రవీందర్, శివకుమార్, ప్రవీణ్ కుమార్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ రేషన్‌బియ్యం పట్టివేత



ప్రజాపక్షం/శివ్వంపేట : అక్రమంగా దాచిన రేషన్ బియ్యాన్ని అ ధికారులు పట్టుకున్న ఘటన శివ్వంపేట మండలం పాంబండ గ్రామంలో చోటుచేసుకుం ది. తహశీల్దార్ కమలాద్రి, ఎస్ఐ మధుకర్‌రెడ్డిలు తెలిపిన వివరాల ప్రకారం పాంబండ గ్రామానికి చెందిన రేషన్‌డీలర్ తాటికొండ సంధ్య ఉన్నప్పటికి ఆమె భర్త తాటికొండ రాజశేఖర్ అన్ని తానై అన్నట్టుగా వ్యవహారాలను చూస్తుంటాడు. గ్రామ ప్రజలకు ప్రభుత్వం నుంచి ఉచితంగా సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని నిర్ణిత సమయంలో గ్రామస్థులకు పంపిణీ చేయాల్సి ఉంటుంది. కానీ గారమస్థులకు పంపిణీ చేయాల్సిన రేషన్‌బియ్యం డీలర్ సంధ్య అక్రమంగా రవాణా చేస్తున్నారని, రేషన్ బియ్యాన్ని తన పౌల్ట్రీ ఫారంలో దాచి ఉంచారని గ్రామస్థులు అందించిన నమ్మదగిన సమాచారం మేరకు సోమవారం సీసీఎస్ పోలీసులు రాజశేఖర్‌గౌడ్ పౌల్ట్రీఫారంపై దాడి చేసి 12బస్తాలు అనగా సుమారు 6 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకొని శివ్వంపేట పోలీసులకు సమాచారం అందించి అక్కడి నుంచి తరలించారు. సివిల్ సప్లై అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపారు.

# ఇండ్ల స్థలాలను ఆక్రమిస్తున్నారని తహసీల్దారుకు వినతి



ప్రజాపక్షం/రేగోడ్: ప్రభుత్వం ఇచ్చిన ఇండ్ల స్థలాలను చుకుంటున్నారని సోమవారం తాసిల్దార్ కు లబ్దిదారులు ఫిర్యాదు చేశారు. మండలంలోని మర్పల్లి గ్రామంలో గత ఎమ్మెల్యే 150 సర్వేనెంబర్లు 20046 మందికి ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారని తెలిపారు. ఆస్థలాన్ని కొందరు గ్రామానికి చెందిన వ్యక్తులు ఆక్రమించకుంటున్నారని లబ్దిదారులుకు కేటాయించిన స్థలాన్ని ఇప్పించాలని కోరారు

# చేపల వేటకు వెళ్లిన యువకుడు మంజీరా నదిలో గల్లంతు

ప్రజాపక్షం/కొల్చారం:చేపల వేటకు వెళ్లి మంజీరా నదిలో గల్లంతైన యువకుడు టీజీ ఎఫ్ డి బృందం చే గాలింపు చర్యలు చేపడుతున్న స్థానిక ఎస్సై అహ్మద్ మోహినుద్దీన్ కుటుంబ సభ్యుల రోదనలు, మండల పరిధిలోని అప్పాజీ పల్లి గ్రామానికి చెందిన కనేబోయిన సురేష్ కనబోయిన వినీత్ వీరిద్దరూ గణపురం ఆనకట్ట మెకానికల్ బ్రిడ్జి వద్ద సోమవారం మధ్యాహ్నం చేపలు పడుతుండగా కొన్ని చేపలు సంచిలో వేసిన సంచి జారిపోయి. మంజీరా నదిలో పడిపోవడంతో చేపల సంచి తీసుకురావడానికి మంజీరా నదిలోకి దిగిన కన్నబోయిన సురేష్ నీటి ప్రవాహంలో గల్లంతయ్యాడు. కట్టపై ఉన్న వినీత్ కుటుంబ సభ్యులకు గ్రామస్తులకు తెలపడంతో సమాచారం అందుకున్న అందుకున్న గ్రామస్తులు మంజీరా నది ఒడ్డుకు చేరి గజ ఈ తగాలతో గాలింపు చేపట్టారు. ఆచూకీలభ్యం కాకపోవడంతో ఎస్సై అహ్మద్ మోహినుద్దీన్, టీజీఎఫ్‌డి బృందం చే మంజీరా నదిలో గాలింపు చర్యలు చేపట్టారు.

# నేటి నుంచి యధావిధిగా మిషన్ భగీరథ నీటి సరఫరా

ప్రజాపక్షం/నర్సాపూర్:నర్సాపూర్ మున్సిపాలిటీ ప్రజలకు మంగళవారం నుంచి యధావిధిగా మిషన్ భగీరథ నీరు సరఫరా చేయడం జరుగుతుందని, మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్ చరణ్ రెడ్డి సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. చెక్రియల్ వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి కొన్ని రోజుల నుంచి నర్సాపూర్ మున్సిపాలిటీ ప్రజలకు నీటి సరఫరా లో ఇబ్బందులు పడ్డ విషయం తెలిసిందే అన్నారు. అయితే చెక్రియల్ వద్ద పైపులైన్ మరమ్మతులు పూర్తి అయినందున మంగళవారం నుంచి యధావిధిగా నీటి సరఫరా చేయడం జరుగుతుందన్నారు.

## ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలి : అదనపు ఎస్పి



**ప్రజాపక్షం/వాజేడు:**ప్రజలతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని ములుగు జిల్లా అదనపు ఎస్‌పి శివమ్ ఉపాధ్యాయ అన్నారు. ములుగు జిల్లా వాజేడు పోలీస్ స్టేషన్‌ను సోమవారం తనిఖీ చేశారు. పోలీస్ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ విధులలో నిబంధత, క్రమశిక్షణ, పోలీస్ స్టేషన్ పరిధిలో నేర నియంత్రణ చర్యలు, పహార వ్యవస్థ, గస్తీ కార్యక్రమాలు, భద్రత ఏర్పాట్ల గురించి సమీక్షించారు. అలాగే సిబ్బంది హాజరు పట్టిక, టర్న్ అవుట్, డిసిప్లీన్, రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తు పురోగతి,ఆయుధాలు, అమ్యూనేషన్ భద్రత, స్టేషన్ పరిశుభ్రత రికార్డులను అంశాలను సమగ్రంగా పరిశీలించారు. అలాగే మావోయిస్టుల కదలికలపై సమాచార సేకరణ, ఇంటిలిజెన్స్ నెట్వర్క్ బలోపేతం, గ్రామస్థాయిలో ప్రజలతో సమన్వయం పెంచాలని పోలీసు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం రమేష్, వెంకటాపురం ఎస్‌ఐ కే తిరుపతి రావు,వాజేడుఎస్‌ఐజె,సతీష్,పోలీస్‌సిబ్బందిఉన్నారు.

## జిల్లాలో ఘనంగా సిరికొండ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**తెలంగాణ తొలి శాసన సభాపతి, శాసన మండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనాచారి జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక అంబేద్కర్ చౌరస్తా లో బిఆర్‌ఎస్ నాయకులు, ఉద్యమకారులు, సిరికొండ అభిమానులు కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి సంబురాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బండారి సంపూర్ణ రవి, శశి కాంత్, ఖలీద్, అగుర్ల శ్రీనివాస్, సూర రాజేష్, సదానందం, మాకోటి ఓదెలు, కిరణ్, తాళ్ళ శ్రీనివాస్, సుధాకర్, అనిల్, రంజిత్, పూర్ణ యాదవ్, మహిళ నాయకురాలు మేకల రజిత, ఓరుగంటి లక్ష్మీ,తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లను పర్యవేక్షించాలి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అధికారులతో అభివృద్ధి కార్యక్రమాలపై అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, బెన్ షాలోమ్‌లతో కలిసి కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లను మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యవేక్షించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, జాప్యం తగదన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జనగామ, స్టేషన్‌ఘనపూర్ ఆర్డీవోలు గోపిరామ్, డీఎస్ వెంకన్న, డీఆర్డీవో వసంత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో విలీనమైన గ్రామాలాభివృద్ధికి అభివృద్ధి పనులు; ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/రాంచంద్రాపురం:** తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిదిలో నూతనంగా మున్సిపాలిటీలో విలీనమైన గ్రామా ల కాలనీల అభివృద్ధికి దశల వారీగా అభివృద్ధిపనులు చే పడతామని శాసన సభ్యుడు గూడెం మహిపాల్‌రెడ్డి అ న్నా రు. సోమవారం నాడు తెల్లాపూర్ మున్సిపాలిటీ ముత్తంగి గ్రామ పరిధిలోని వివిధ కాలనీలలో 12 కోట్ల 30 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్ల ని ర్మాణ పనులకు సోమవారం ఉదయం పటాన్‌చెరు శాస న సభ్యుడు గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా విలీనమైన గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. శరవేగంగా అభివృద్ధిచెందుతున్న ముత్తంగి పరిధిలోని నూతన కాలనీలలో సిసిరోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు ,పార్కుల అభివృద్ధికి నిధులు కేటాయించామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి శ్రీశైలం,యాదవ్, మాజీ జెగ్‌పిటిసి శ్రీకాంత్ గౌడ్, మండల తహసీల్దార్ రంగారావు, మున్సిపల్ కమీషనర్, అజయ్, రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్ మాజీ వైస్ ఎంపిపిలు, స్వప్న శ్రీనివాస్ ప్రభాకర్ గుప్తా, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మేరాజ్, ఖాన్, సందీప్, రామకృష్ణ, సీనియర్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూభారతి సమస్యలను పెండింగ్‌లో ఉంచొద్దు

### సిద్దిపేట కలెక్టర్ హైమావతి



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** భూ భారతీలో ఆయా మండలా తహశీల్దార్ల నుండి వచ్చిన అప్లికేషన్లు పెండింగ్‌లో ఉండకుండ డిస్పోజల్ చేయాలని సిద్దిపేట కలెక్టర్ హైమావతి అన్నారు. సోమవారం సాయంత్రం సమీకృత కలెక్టరేట్లో భూ భారతి, రెవెన్యూ అధికారులు, సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ సమీకృత కలెక్టరేట్‌ల సెక్షన్ సూపరింటెండెంట్ నుండి కింది స్థాయి సిబ్బంది వరకు మీకు కేటాయించిన నిధులను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. మీమీ సేక్షన్‌లో పెండింగ్ అప్లికేషన్లు ఉన్న విధుల పట్ల అలసత్వం వహించిన కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. అందరు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

***ప్రజావాణి సమస్యలను సత్వరం పరిష్కరించాలి**

ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ హైమావతి ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్‌లో వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్, అబ్దుల్ హామీద్‌లతో కలసి కలెక్టర్ వినతులను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందచేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించేదిశగా అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను సూచించారు. జిల్లాలో ప రిష్కారం కోసం విచ్చేసిన ప్రజల నుండి 114 దరఖాస్తులను స్వీకరించారు. ఈకార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, ట్రైనీ డిప్యూటి కలెక్టర్ భవ్య జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మనీ సర్క్యులేషన్ స్కీంల పట అప్రమత్తంగా ఉండాలి

### సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్‌కుమార్

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** క్యూనెట్ మనీ సర్కులేషన్ పథకాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. మనీ సర్కులేషన్ పథకాలకు ప్రచారకులు ఎంతటి వారైన వారికి నోటీసులు ఇచ్చి విచారణ జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్‌కుమార్ హెచ్చరించారు. సోమవారం సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపి మీడియాతో మాట్లాడి వివరాలు వెల్లడించారు.సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం బడుగు హరికృష్ణ ఆన్‌లైన్ బెట్టింగ్‌లో అధిక లాభాలు వస్తాయని 8లక్షలు పెట్టుబడి పెట్టి నషపోయారన్నారు. దీంతో మనస్థాపానికి గురై హరికృష్ణ ఆత్మహత్యకు పాల్పడి, సూసైడ్ నోట్ రాసినట్లు తెలిపారు. బెట్టింగ్ యాప్‌లో మోసపోయిన 8లక్షలను హరికృష్ణ తండ్రి నాగరాజు తీర్చినట్లు తెలిపారు. అదే గ్రామానికి చెందిన మణికంఠరెడ్డి కొంత పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని నమ్మబలికారు. జూలై 25 సికింద్రాబాద్ టాంక్‌బండ్ ఎదురుగా ఉన్న మారియట్ హోటల్‌లో హరికృష్ణకు 4లక్షలు తీసుకొని సభ్యత్వం ఇచ్చినట్లు తెలిపారు. హరికృష్ణకు ప్రమోషన్‌లో భాగంగా ట్రీప్ పేపర్, చేతిగడియారం ఇఛ్చరు. ఒక్కో సభ్యున్ని 4 లక్షలు కట్టి చేర్పిస్తే వారికి 50 వేలు కమీషన్ వస్తుందని తెలిపారు. ఇతరులకు కట్టిస్తే వారు కూడ మోసపోతారని ఈనెల 9న ఇంటిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఈకేసులో నిందితులు ఉప్పల అలేఖ్య మెదక్ జిల్లా మనోహరబాద్ మండలం చెట్ట గౌరరం, కాల్వల మణికంఠరెడ్డి సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం వేలుర్ గ్రామానికి చెందిన వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. మిగత వారిని త్వరలో పట్టుకుంటామన్నారు.

*** ఆన్‌లైన్ బెట్టింగ్‌లో డబ్బులు పెట్టి ఎవ్వరూ మోసపోవద్దు**

ఆన్‌లైన్ గెమ్స్‌లో బెట్టింగ్ డబ్బులు పెట్టి ఎవ్వరు మోసపోయి ..ప్రాణాలు కోల్పోవద్దని సిపి విజయ్‌కుమార్ సూచించారు. వీరితో పాటు హైదరాబాద్‌లో పలువురిని ఇలాంటి పథకాల్లో చేర్పించి అమాయకులను మోసం చేస్తున్న వారిని పట్టుకొని చట్ట ప్రకారాం చర్యలు తీసుకుంటామన్నారు. మనీసర్క్యులేషన్ స్కీం 1978లోనే నిషేధించినట్లు తెలిపారు. ఏవ్వరు ఇలాంటి పథకాల్లో చేరవద్దని సూచించారు. క్యూనెట్ స్కీంను ప్రమోట్ చేసిన ఏంతటి సెలబ్రీటిలైన వారికి నోటీసులు ఇచ్చి విచారించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు.ఏదైన సైబర్ నేరం జరిగితే వెంటనే 1930కు కాల్‌చేసి సమాచారం అందించాలని సూచించారు. ఇలాంటి మోసాలపై 100 డయల్ నెంబర్, పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూం నెంబర్ 8712667100 కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈసమావేశంలో ఆడిషనల్ డిసిపి కుశాల్కర్, గజ్వేల్ ఏసిపి నర్సింహులు, సిఐ మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/టేకుమట్ల:**టేకుమట్ల మండలంలోని దుబ్యాల గ్రామ మాజీ సర్పంచ్ బిల్లకంటి ఉమేందర్ రావు తల్లి బిల్లకంటి సుగుణమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్ని,ఆమె చిత్రపట్టం వద్ద నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. అనంతరం గుండెబోయిన కనుకమ్మ మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు సట్ల రవి, ఆది రఘు, నేరెళ్ల శ్రీనివాస్ , వెంకటేశ్వర్ రెడ్డి, గువ్వాడి లక్ష్మణ్ , యూత్ మండల అధ్యక్షుడు అక్రమ్, కుమారస్వామి,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష రేసులో విడిదినేని అశోక్



**ప్రజాపక్షం/గణపురం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ గణపు రం మండల మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ తెలిపారు. ఈ స ందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తల ఆకాంక్షలకు,అభిప్రాయాలకు న్యాయం చేయాలని,పార్టీ బలోపేతానికి నిస్వార్ధంగా కృషి చేయాలన్న ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీ సుకున్నట్లు తెలిపారు. గణపురం మండలంలోని బుద్ధారం చెందిన ఆయన గ్రామ స్థాయి నుండే ప్రజలకు సేవ చేస్తూ 2006లో బు ద్ధారం గ్రామ సర్పంచ్‌గా పనిచేశారు. అనంతరం తన సేవలు మం డల ప్రజలు గుర్తించి మండల వైస్ ఎంపీపీ గా అవకాశం కల్పించారు. ప్రతిపక్షాలు ఎన్ని ఇబ్బందులు చేసిన. మా పార్టీ జెండా పట్టుకున్న పార్టీ కార్యకర్తలకు నేను మద్దతుగా నిల్చానని ఆయన అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షుడు నేతృత్వంలో భూపాలపల్లి లో నిర్వహించిన పాదయాత్రలో పాల్గొన్నారు అని తెలిపారు. ఈ విధంగా పార్టీలో వివిధ స్థాయిలో పనిచేసిన అనుభవం కలిగి ఉన్నానని తెలిపారు. జిల్లా పార్టీ అధ్యక్ష పదవికి పోటీ చేయాలనే నా అభ్యర్థిత్వాన్ని ప్రజాస్వామ్య పరంగా పరిశీలించి తగిన మద్దతును ఇవ్వాలని విడిదినేని అశోక్ విజ్ఞప్తి చేశారు.

## పతిష్ఠాపనకు ముస్తాబవుతున్న నవగ్రహ మంటపం



**ప్రజాపక్షం/గణపురం:**గణపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన కాకతీయుల నాటి శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. పూజ అనంతరం ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ కార్తీక మాసంలో నిర్వహించిన గణపతి శివలింగ సహిత నవగ్రహ అష్ట బలిపీఠాల ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా ఆలయంలో నవగ్రహ మండపాన్ని నిర్మించడం జరుగుతుంది. ప్రతిష్టాపన మ హోత్సవానికి అంగరంగ వైభవంగా ముస్తాబ్ చేయడం జరుగుతు ంది అదేవిధంగాప్రతిష్టాపన మహోత్సవం రోజు అన్నప్రసాదానికి దాతలు తాళ్లపల్లి కిరణ్మై రాజన్న దంపతులు ముందుకు రావటం జరిగింది. ఈ ప్రతిష్టాపన మహోత్సవాన్ని గ్రామ పండగ లాగా జ రుపుకుంటూ ప్రతి ఒక్కరూ తారతమ్యాలు లేకుండా ప్రతిష్టాపన మహోత్సవాన్ని విజయవంతంచేయాలనికోరుతున్నాంఅని తెలిపారు.

## చిట్యాలలో ఘనంగా సిరికొండ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/చిట్యాల:**మండల కేంద్రంలో ముఖ్య కూడలిలో సోమవారం బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు చింతల రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి తెలంగాణ తొలి శాసనసభాపతి, శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి జన్మదిన వేడుకలను కేక్లు కట్ చేసి బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకులు చింతల రమేష్ మాట్లాడుతు సిరికొండ మధుసూదనా చారి భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని అంగుళ లోఅభివృద్ధి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా,మండల నాయకులు కానుగుల కొమరయ్య, కన్నెబోయిన అశోక్,ఇజ్జిగిరి,ఆనందం, తీగల బాలకృష్ణ, మోత్కూరు సంతోష్, ఉప్పల కిరణ్, రాయిని శ్రీకాంత్, కోడెల రాజమల్లు, మూసాపురి రవి, సంగ రాజేందర్, కోడెల నంది, మేడిపల్లి విష్ణువర్ధన్ రావు, గోలకొండ చక్రపాణి, కొత్త శ్రీనివాస్, ఇంజపెల్లి చంద్రమౌళి, పోతనమేని బిక్షపతి, రావుల శ్రీనివాస్, బొట్ల రవి, మూసాపురి కుమార్,చందు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యదేవర ఆరోసాయికి సౌత్ ఇండియా క్రాంతి పురస్కార్ అవార్డు



ప్రజాపక్షం/గణపురం:ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్ విద్యార్థి సూర్యదేవర ఆరో సాయి కి మ్యాక్స్ గ్లోబల్ ఫౌండేషన్ వారు నిర్వహించిన సౌత్ ఇండియా అవార్డు లభించింది. గణపురం మండల కేంద్ర వాస్తవ్యులు సూర్యదేవర కార్తీక్ స్రవంతి దంపతుల ముద్దుల కుమారుడు సూర్యదేవర ఆరో సాయి ఫ్రోబెల్ మోడల్ హైస్కూల్లో యూకేజీ చదువుతున్నాడు. తనకు చిన్నతనం నుండే శ్లోకాలు, పద్యాలు, హనుమాన్ చాలీసా, గణపతి తాళం గరుడ గమన వంటి మొదలగు పద్యాలు శ్లోకాలు ధారలంగా ఇట్టే వల్లేవేసి అవలీలగా అద్భుతంగా చదవగలడు. ఇతనికి చిన్నతనం నుండే తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రోత్సాహం, శ్రద్ధతో భక్తి భావం క్రమశిక్షణ అలవర్చే విధంగా ప్రోత్సహిస్తున్నారు. సోమవారం రోజున పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లాద్యాల కృష్ణ, మేనేజ్మెంట్ శాలువాతో సత్కరించి మేమెంటో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, ఇలాంటి పిల్లలు అరుదుగా ఉంటారని ఇలాంటి పిల్లలను ప్రోత్సహించడం ద్వారా ఇంకా స్టేట్ సెంట్రల్ లెవెల్ లో మంచి పేరు ప్రతిష్టలు తీసుకు వస్తారని ఇలాంటి పిల్లల్ని ప్రోత్సహించడం వల్ల పేరెంట్స్ కి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. పేరెంట్స్ తీసుకునే శ్రద్ధ చాలా అద్భుతమని ఇలాగే ఇతర పేరెంట్స్ కూడా తమ తమ పిల్లల్ని భక్తి భావం పెంపొందే విధంగా క్రమశిక్షణ పెంపొందించే విధంగా లక్ష్య సాధన దిశగా ప్రోత్సహించాలని ప్రిన్సిపాల్ కోరారు. అలాగే కార్యక్రమానికి మేనేజ్మెంట్ టీచర్స్ పేరెంట్స్ హాజరై అబ్బాయికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వాణి హై స్కూల్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రజాపక్షం/బచ్చన్నపేట: నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాణి హై స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్ విద్యాసంస్థకు తొత్తుగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుని విధుల నుంచి తొలగించాలని ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు సెలవులు ఇవ్వకుండా అధిక ఒత్తిడిని కల్పిస్తున్నారన్నారు. ఈ విషయం తెలిసి యాజమాన్యాన్ని ప్రశ్నించగా నా స్కూల్ నా ఇష్టమంటూ మీరు నన్నేం చేయలేరంటూ మాట్లాడుతున్నారన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థకు తొత్తుగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుని తక్షణమే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మండల నా యకులు శ్రీధర్, హరి, సతీష్, యశ్వంత్, పాల్గొన్నారు.

## ముగ్గురు పిల్లలు ఉన్నవారికి పంచాయతీ ఎన్నికల్లో అవకాశం కల్పించాలి


### స్థానిక ఎమ్మెల్యేకుపలువురు నాయకుల వినతి



ప్రజాపక్షం/చిట్యాల:ముగ్గురు పిల్లలు ఉన్న తల్లిదండ్రులకు రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో నిలబడేందుకు వెసులుబాటు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరిపురం కుమార స్వామి అన్నారు. సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సిరిపురం కుమార స్వామి ఆధ్వర్యంలో ముగ్గురు పిల్లలు ఉన్న పలువురు తల్లిదండ్రులతో కలిసి పంచాయతీ ఎన్నికల్లో పోటీకి అర్హులుగా నిలబడేందుకు వెసులుబాటు కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే జీఎస్ఆర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం కుమారస్వామి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 1995లో అప్పటి టిడిపి ప్రభుత్వం ముగ్గురు పిల్లలు ఉన్న తల్లిదండ్రులకు గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా జీవో ప్రవేశపెట్టారని,ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లో ఆ జీవోను రద్దు చేసి అర్హులుగా ప్రకటించారని, ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 16న జరిగే అసెంబ్లీ సమావేశంలో ముగ్గురు పిల్లలు ఉన్నావారికి పంచాయతీ ఎన్నికల్లో అర్హులుగా జీవో వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కాంగ్రెస్ నాయకుడు సిరిపురం కుమారస్వామి ఆధ్వర్యంలో ముగ్గురు పిల్లలు ఉన్నవారు కలిసి స్థానిక ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ కు వినతిపత్రం అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో అజ్మీరా నందనాయక్, కచ్చు శ్రీనివాస్, దొడ్డి కిష్టయ్య, గడ్డం కొమురయ్య, సంద గళ్ళ సంపత్, కచ్చు కొమురయ్య, బండి స్వామి, కర్రు ప్రతాపరెడ్డి, మడికె రవీందర్, దబ్బెట రవి, నాగుల శ్రీనివాస్, కొర్రి రాజు, బండి రాజు, మడికే సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలి

### ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజావాణి కార్యక్రమం: కలెక్టర్ రాహుల్ శర్మ




ప్రజాపక్షం/భూపాలపల్లి :ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలనిజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడీఓసి కార్యాలయ సమావేశపు హాలులో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు, దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి మొత్తం 41 దరఖాస్తులు స్వీకరించామని, వాటిని సంబంధిత శాఖాధికారులకు తక్షణ పరిష్కారానికి ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావాలనే ఉద్దేశంతో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. అధికారులు ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతగా తీసుకోవాలని, సమయానికి చర్యలు తీసుకుని నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా, పారదర్శకంగా సేవలు అందించాలని అన్ని శాఖల అధికారులను ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ రవి, ట్రైని ఉప కలెక్టర్ నవీన్ రెడ్డి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్ష రేసులో పిప్పాల రాజేందర్

ప్రజాపక్షం/భూపాలపల్లి :జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్ తెలిపారు. జిల్లాలోని కాంగ్రెస్ కార్యకర్తల ఆకాంక్షలకు, అభిప్రాయాలకు న్యాయం చేయాలని, పార్టీ బలోపేతానికి నిస్వార్థంగా కృషి చేయాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నేను ఈ జిల్లా కాంగ్రెస్ పార్టీలో 2008 నుంచి 2014 వరకు యూత్ కాంగ్రెస్ లోపని చేయడం జరిగింది. 2021 లో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకు లుగా పనిచేసి పార్టీకి సేవలందించే క్రమంలో నన్ను గుర్తించిన పార్టీ నాకు భూపా లపల్లి కాంగ్రెస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షుడు నేతృత్వంలో భూపాలపల్లి లో నిర్వహించిన పాదయాత్రలో, బహిరంగ సభలో అప్పటి బిఆర్ఎస్ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి పై గుడ్డు టమాటా ల దాడి చేయించినప్పుడు అడ్డుకోవడం జరిగింది.

ఆ సంఘటన త ర్వాత నాపై 2రెండు తప్పుడు అక్రమ కేసులు బనాయించా రు.పార్టీని గ్రామ స్థాయిలో నుండి జిల్లా స్థాయివరకు మరింత బలోపేతం చేసి, యువత, మహిళలు, కార్మికులు, రైతులు సహా అన్ని వర్గాలను పార్టీలో చేర్చడం ద్వారా మళ్ళీ కాంగ్రెస్ ప్రభావాన్ని నెలకొల్పేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేయాలనే సంకల్పంతో ఈ నిర్ణయం తీసుకున్నానని, జిల్లా పార్టీ అధ్యక్ష పదవికి పోటీ చేయాలనే నా అభ్యర్థిత్వాన్ని ప్రజాస్వామ్యపరంగా పరిశీలించి, తగిన మద్దతును ఇవ్వాలని ఆయన కోరారు.

## నిర్భయంగా ప్రజలు తమ సమస్యను చెప్పుకోవాలి: ఎస్పి



ప్రజాపక్షం/భూపాలపల్లి :జిల్లా ప్రజలు నిర్భయంగా తమ సమస్యలను మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నేరుగా చెప్పుకొని తమ సమస్యను పరిష్కరించుకొని పోలీసు సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా దివాస్ కార్యక్రమాన్ని, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే నిర్వహించారు. ప్రజాదివాస్ కార్యక్రమంలో భాగంగా, జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 12 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను విని, వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలి. చట్టబద్ధ పరిష్కారం ద్వారా ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత దగ్గరగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం అని అన్నారు. అలాగే, ప్రతి సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఎస్పీ తెలిపారు.

## డిసిసి జనగామ జిల్లా అధ్యక్ష బరిలో అన్నం బ్రహ్మారెడ్డి

ప్రజాపక్షం/జఫర్‌గఢ్: మండలంలోని తమ్మడపల్లి జి గ్రామానికి చెందిన స్టేషన్‌ఘనపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి జిల్లా డిసిసిఅధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్నారు. జనగామ జిల్లా రాజకీయాలలో సుపరిచితుడైన బ్రహ్మారెడ్డి గతంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులుగా, స్టేషన్‌ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా అనుభవం, గత పార్లమెంట్ ఎన్నికలలో కడియం కావ్య గెలుపులో కీలక పాత్ర పోషించారు. డిసిసి అధ్యక్షుని బరిలో పలువురు ఆశావహులు దరఖాస్తు చేసుకున్నప్పటికీ ప్రజలలో ప్రగాఢమైన విశ్వాసం, కార్యకర్తలకు బలమైన మద్దతు నిరంతరం సేవా దృక్పథంలో అన్నం బ్రహ్మారెడ్డి పేరు ముందు వరుసలో నిలవనుంది. జిల్లా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, యువతకు స్ఫూర్తిగా నిలిచేందుకు ప్రజలకు చేరువగా ఉంటూ లక్ష్యాలను సాధించేందుకు అన్నం బ్రహ్మారెడ్డి నాయకత్వం మరింత శక్తివంతం మారనుందని రాజకీయ విశ్లేషకులు కార్యకర్తలు బలంగా విశ్వసిస్తున్నారు. ఈ పరిణామంలో జిల్లా రాజకీయాలలో కొత్త అధ్యాయానికి నాంది పలికే అవకాశం ఉందని అంటున్నారు.

## ఐకెపి సెంటర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



ప్రజాపక్షం/బచ్చన్నపేట: మండలంలోని ఐకెపి సెంటర్, తమ్మడపల్లి ఐకెపి సెంటర్లను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యేను దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలని, రాబోయే వేసంగి పంటకు నీరు అందేలా చూడాలని అభ్యర్థించగా స్పందించిన ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ రైతులకు 24 కరెంట్ ఇవ్వాలని, సన్నవడ్ల బోనస్ వెంటనే ఇవ్వాలని, అలాగే దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ఐకెపిసెంటర్లలో రైతులకు అధికారులు పూర్తి సహకారం అందించాలని, తరుగు ఎక్కువగా తీయకూడదని, వడ్లు మెచ్యూర్‌గా ఉంటే ఒక్క రోజులోనే తరలించేలా చూడాలని అధికారులను సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రతి బాలిక సురక్షితంగా, సమాన అవకాశాలతో ఎదిగేలా సమాజం కలిసికట్టుగా పనిచేయాలి

ప్రజాపక్షం/రఘునాథపల్లి: ప్రతి బాలిక సమాన అవకాశాలతో సురక్షితంగా ఎదిగేలా సమాజం కలిసికట్టుగా పనిచేయాలని మహిళా సాధికారత విభాగం ప్రతినిధులు పవిత్ర, ప్రశీలా రాణి, యాక్సిస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ మనోజ్‌కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం అంతర్జాతీయ బాలిక దినోత్సవ సందర్భంగా మండలంలోని ఖిలాషాపురం గ్రామశివారులో గల కస్తూర్బా బాలికల విద్యాలయంలో చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 ఉమెన్ హబ్, స్నేహ్ సంస్థ ఆధ్వర్యంలో విద్యాలయంలో చదివే విద్యార్థినులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా బాలికల విద్యను సమాజం ప్రోత్సహించడం, ఆరోగ్యం, భద్రత, బాల్య వివాహాల నిర్మూలన, బాలికలపై హింస నివారణ వంటి అంశాలపై సవివరంగా విద్యార్థినులకు అవగాహన కల్పించారు. బాలిక విద్యను ప్రోత్సహించడానికి సమాజం ఎపుడు ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్‌లైన్ వర్కర్ ప్రశాంత్, కేజీబీవీ విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ హేమలత, సిబ్బంది, విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్ష పదవి కోసం ఉడుత రవి యాదవ్ దరఖాస్తు

ప్రజాపక్షం/జనగామ :బిసిలు అందులోనూ గొల్లకురుమ, యాదవ్‌లు ఎక్కువగా ఉండే జనగామ జిల్లాకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తనకు అవకాశం కల్పించాలని ఉడుత రవి యాదవ్ ఏఐసిసి అబ్జర్వర్ శ్రీదేవానిక్ పట్నాయక్‌ను కోరారు. సోమవారం జనగామ జిల్లా స్థాయి సమావేశం శామీర్‌పేటలోని ఉషోదయ పంక్షన్‌హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా వివిధ స్థాయిల్లో ఉన్న నాయకులు అధ్యక్ష పదవి కోసం దరఖాస్తు చేశారు. గత కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న తనకు జనరల్ కేటగిరిలోనైనా, సామాజికంగా బిసి రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి పనిచేస్తున్నందున ఆ కోవాలోనైనా జిల్లా అధ్యక్షుడిగా నియమించాలని కోరారు.

# మాలలను నమ్మించి గొంతు కోసిన సర్కార్

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యత పై దేశవ్యాప్త చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్ర జరిగిందని,మాలలంటేనే కాంగ్రెస్ అనుకునే మమ్ముల్ని ఎస్సీ వర్గీకరణ పేరుతో గొంతు కోసిన రేవంత్ రెడ్డి సర్కార్, దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని మాల మహానాడు జాతీయ అధ్య క్షుడు ఆరెస్ రత్నాకర్ అన్నారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కనీసం ఏ విధమైనటువంటి శాస్త్రీయ డేటా లేకుండా 2011 గాలి లెక్కలు పట్టు కుని, అంత తొందరగా ఎస్సీ వర్గీకరణ చేయవలసిన అవసరం ఏం వచ్చిందని ఈ సందర్భంగా ప్రశ్నిం చారు. దళితులకు రిజర్వేషన్ పేరుతో పడేసే ఎంగిలి మెతుకుల్లోనేనా వర్గీకరణ పేరుతో వాటాలు, సామా జిక న్యాయం ? మిగతా వాటికి అక్కర్లేదా? అని, రేవంత్ రెడ్డి, చంద్రబాబు అనుభవించే ముఖ్యమంత్రి పదవికి సామాజిక న్యాయం అక్కర్లేదా? అని అన్నారు. అసలు ఈ ఎస్సీ వర్గీకరణను శాంపుల్ గా పంజాబ్, హర్యానాలో మొట్టమొదటిగా ఈ దేశంలో చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని, బీజం కాంగ్రెస్ పార్టీ వేస్తే దీన్ని దేశం మొత్తం చేశాడు మన మోదీ సాబ్ అని, నిజానికి ఎస్సీ రిజర్వేషన్ వల్ల వందలో నలుగురికే బెని ఫిట్ జరుగుతోందని, ఈ వందలో నలుగురికి ఇచ్చే ఈ ఫలాలను దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారని అన్నారు.అలాగే ఈ నాలుగు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారని, ఇది దళి తుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నిస్తూ రేవంత్,చంద్రబాబు మాల సామాజిక వర్గం పై కుట్ర పన్ని అణిచివేస్తున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకోవద్దని, ప్రజలు తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రజా స్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందేనని, తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు, మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తూ ఉంటే మాల ప్రజా ప్రతి నిధులు నోరు మెదపకపోవడం ఘోర అన్యాయమని, చెంచా గిరికి అలవాటు పడ్డ మాల నాయకులు రాజ కీయ పార్టీలకు విశ్వాసంగా ఉన్నారే తప్ప జాతి పట్ల విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనిం చాలన్నారు. రిజర్వేషన్ ల బెనిఫిట్ పొందిన మాల ఉద్యోగులారా మాల జాతిని తొక్కేస్తున్నారు.. ఇకనైనా కళ్ళు తెరిచి బయటకు రండి..మా ఈ పోరాటానికి మద్దతు ఇవ్వండి.. తెలుగు రాష్ట్రాల్లో ఏ నాడు ఎదుర్కో నటువంటి గడ్డు పరిస్థితిని మాల సామాజిక వర్గం ఈరోజు ఎదుర్కొంటూ ఉందని, పూర్తిగా తెలుగు రాష్ట్రాలలో మన కులం యొక్క ఉనికిని కోల్పోయా మని, శాంతియుత పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామ ప్రభాకర్ రావు, బల్లెం లక్ష్మణ్, మిరియాల బాల శౌరి, మిరియాల చిన్నప్ప, దండు కుమార్ తోట దుర్గాప్రసాద్, కనికెళ్ళ నాని, నెల్లి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఓరుగల్లు గాన కళా వైభవం

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : ఓరుగల్లు నేల సాక్షిగా విద్యావేత్తలు, సంగీత విద్యాంసలు, సంఘ సంస్కర్తలు, కళా దిగ్గజాలు, సమాజ సేవకులందరూ కలగలిసి చరిత్రలో ఎన్నడూలేని విధంగా సమాజ మేలుకొలుపు గీతాల మహోత్సవాన్ని ఓరుగల్లుగాన కళా వైభవం పేరుతో నిర్వహించబోతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజావాగ్గేయకా రుడు మైన ఎర్రన్న మన తెలంగాణ ప్రఖ్యాత కవులు రచించిన 100కు పైగా అద్భుతమైన మేలుకొలుపు గీతాలను ఏ సాహిత్య పుస్త కాము చూడకుండానే తన జ్ఞాపక శక్తితో, తన గళ మాధుర్యంతో 5 గంటల పాటు నిరవధికంగా ఆలపించబోతున్నారు. ఈ విన్వ విఖ్యాత ప్రయోగం ఈనెల 26న కాళోజీ కళాక్షేత్రం, ఓరుగల్లు వేది కగా జరుగనుంది. ఈ మహత్తర కార్యానికి ప్రతీ పౌరుడు, తనతో ఉన్న స్నేహితులు, బంధువులు, విద్యార్థులు, కళాభిమానులను తీసు కొచ్చి ఈ అమూల్య గానం ప్రత్యక్షంగా ఆస్వాదించాలని కోరారు.

## పోరాట యోధులను విస్మరించటం తగదు



ప్రజాపక్షం/నర్సంపేట: శ్రీరామ్ సాగర్ రెండవ దశ ప్రాజెక్టుకు నల్లగొండ జిల్లా మాజీ ఎంపీ , తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు నామక రణం చేయాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డిమాండ్ చేశారు. నర్సంపేట ఆర్డిఓ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఎన్ తన జీవి తమంతా ప్రజల కోసమే త్యాగం చేశారని, నాలుగున్నర లక్షల ఎక రాలకు నీరు అందించే ఈ ప్రాజెక్టు సాధన కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహించారని, అలాంటి వారి త్యాగాన్ని గుర్తించ కుండా, ఆ ప్రాజెక్టు కు కాంగ్రెస్ నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెడతామని ముఖ్యమంత్రి ప్రకటించటం సరికాదన్నారు . పీడిత ప్రజల అభ్యున్నతి కోసం త్యాగం చేసిన బిఎన్ పేరు నామకరణం చేసి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా ఉండేలా , ముఖ్యమంత్రి పునః పరిశీలన చేసి సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. లేనియెడల ప్రజ లను సమీకరించి ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరిం చారు . ఈ కార్యక్రమంలో టౌన్ నాయకులు భైరబోయిన నర్సయ్య , గనిపాక బిందు , కళ్లెపెల్లి రాకేష్ తదితరులుపాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌కు కుర్చీలు అందచేసిన రోటరీ క్లబ్



ప్రజాపక్షం/పర్వతగిరి: మండల కేంద్రం లోని మోడల్ స్కూల్ బాలికల హాస్టల్‌కు వరంగల్ రోటరీ క్లబ్ వారు 30 కుర్చీలను బహుకరించినట్లు హాస్టల్ ఇన్‌ఛార్జి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా తెలిపారు. వరంగల్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన గవర్నర్ విజిట్ కార్యక్రమం సందర్భంగా అందచేసినట్లు తెలిపారు. కేజీబీవీకి లైబ్రరీ పుస్తకాలను బహుకరించారు. ఈ కార్యక్ర మంలో రోటరీ క్లబ్ జిల్లా 3150 గవర్నర్ ఎస్‌వీ రాంప్రసాద్, ప్రెసిడెంట్ కొల్లూరి శివ ప్రసాద్, సెక్రటరీ గాదె ఎల్లరాజు, ట్రెజరర్ గంట వేణుగోపాల్, నర్సింహారావు, ఇతర రోటేరియన్స్, ఎమ్మార్సీ సీసీఓ జయరాజ్, కేజీబీవీ సీఆర్టీ పద్మ, మోడల్ స్కూల్ బాలి కల హాస్టల్ వార్డెన్ గౌతమి, కేజీబీవీ రాక్ క్లబ్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి తడిసి ముద్దయిన మొక్కజొన్న, పత్తి



ప్రజాపక్షం/ఖానాపూర్:ఆదివారం రాత్రి కురిసిన వర్షా నికి ఖానాపురం వ్యవసాయ మార్కెట్‌లో, బుధరావుపేట మంగళవారిపేట ఏజెన్సీ తండాలో ఆరబోసిన మొక్కజొ న్నలు తడిసి ముద్దయ్యాయి. మొక్కజొన్నలను విక్రయించే దుకు రైతులకు పంటను మార్కెట్‌కు రెండు రోజుల క్రితం తీసుకువచ్చి ఈ రోజు అమ్మేందుకు సిద్ధపడగా వర్షం రావ డంతో తడిపోయాయి. వర్షం పడుతుండగానే షెడ్లకు తర లించేందుకు రైతులు తిప్పలు పడ్డారు. మరో వైపు కోతు లతో ఆరబోసిన మొక్కజొన్నల్ని కాపాడుకోలేక నానా తంటాలు పడుతున్న రైతులు కుటుంబ సభ్యులు అందరూ కాపలాగా ఉండి కాపాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని పలు వురు రైతులు వాపోతున్నారు. అసలే ఈ సంవత్సరం పత్తి అంతంతమాత్రంగా పండిందని, ఈ అకాల వర్షానికి ఆ పంటను కూడా రైతు చేతికందకుండా పోతుందని పత్తి చేను వ్యవసాయశాఖ అధికారులు పరిశీలించి పంట నష్టాన్ని ప్రభుత్వానికి తెలియజేయాలని రైతులు అభిప్రా యపడుతున్నారు. మార్కెట్‌కు తెచ్చిన ధర రాకపోవడంతో రోజుల తరబడి ఉండాల్సి వస్తోందని తెలిపారు. మొక్కజొ న్నలకు మద్దతు ధర క్వింటాల్‌కు 2400 రూపాయలు ఉండగా వ్యాపారులు 17 వందల నుండి 19 వందల వరకే కొనుగోలు చేస్తున్నారని వాపోతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఎఫ్‌సిఐ ద్వారా కొనుగోలును ప్రారం భించాలని తడిసిన మొక్కజొన్నల్ని కూడా కాంటాలు నిర్వ హించి రైతులని ఆదుకోవాలని అన్నారు.

## నరకాసుర వధ ఉత్సవాలకు హాజరవుతా



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : దీపావళి పండుగ సంద ర్భంగా ఈనెల 19న జరిగే నరకాసుర వధ ఉత్సవంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు అన్నారు. నరకాసుర వధ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మరుపల్ల రవి ఆధ్వర్యంలో కొండా మురళీధర్‌రావుకు పూల మొక్కను ఇచ్చి ఆహ్వాన పత్రికను అందచేశారు. ఈ సందర్భంగా కొండా మాట్లాడుతూ.. యదార్థ సంఘటనలు నేటి ప్రజలకు తెలియచేయడానికి కష్టపడుతున్న నరకాసుర వధ ఉత్సవ కమిటీకి తాను శాయశక్తుల సహాయ సహకారాలు అందిస్తానన్నారు. దేవా దాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ నర కాసుర వధ ఉత్సవ ఏర్పాట్లకు తగు చొరవ తీసుకొని సంబంధిత అధికారులకు పనులు జరగడానికి సాయం చేస్తుందన్నారు. ఉత్సవ కమిటీ చేపట్టిన నరకాసుర వధ ఉత్సవంలో నేను తప్పనిసరిగా పాల్గొంటానని ఖర్చుల నిమిత్తం రూ. ఒక లక్ష నగదును విరాళంగా కొండా ముర ళీధర్‌రావు కమిటీకి అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు కనుకుంట్ల రవి, మరుపల్ల గౌతమ్, ఆవునూరి రామ్మూర్తి, దూడె బాలకొమురెడ్డి, వనం కుమార్, శెట్టి మోహన్, అన్న కుమారస్వామి, టంటం నర్సింహ, ఆవునూరి ఐలేశం, మరుపల్ల శివ, గౌడ రామ్, కాటం సతీష్ ఉన్నారు.

## పిసిసి సభ్యుడిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



ప్రజాపక్షం/ఖానాపూర్: పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి తాతమ్మ సుశీలమ్మ మరణించగా నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షుడు ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, నర్సంపేట ఏఎంసి వైస్ చైర్మన్, ఖానాపురం మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబులు సోమవారం సుశీలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనం తరం పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రె డ్డిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, ఖానాపురం మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వీరమనేని సాగర్ రావు, సీనియర్ నాయకులు వేణుగోపాల్‌రావు,తది తరులు పాల్గొన్నారు.

## 22న ఉచిత మెగా వైద్య శిబిరం



ప్రజాపక్షం/ నర్సంపేట : క్యాన్సర్ రహిత నగరంగా వరం గల్ తీర్చిదిద్దడమే లక్ష్యమని, ఈనెల 22న ఉచితంగా మెగా వైద్య శిబిరాన్ని వికాస తరంగణి ఆధ్వర్యంలో ప్రతిమ హాస్పటల్‌లో నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా శాఖ అధ్యక్షుడు బచ్చు రాధాకృష్ణ అన్నారు. నర్సంపేట పట్ట ణంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ స్వామి వారి 69వ తిరునక్షత్ర మహోత్సవం ఈ మాసం 22న ఉన్న సందర్భంగా భగవత్ సేవయే భాగవత సేవగా కుగ్రామాల్లోని హిందూ ఆల యాల అభివృద్ధి, అక్కడి ప్రజల సంస్కృతి ఆలయ దర్శనం పర్వదినాల్లో వేడుకలు అర్చక స్వామి ధర్మకర్తలతో గర్భా లయ విశిష్టత ఆగమ శాస్త్ర ప్రకారం అవసరమైతే పూజా విధానం నేర్పడం, ప్రజలచే ఆధ్యాత్మిక భజనలు, కోలా టాలు, పారాయణాలు, సెంట్రల్ కమిటీ వికాస తరంగిణి వారి ఆధ్వర్యంలో గ్రామాల్లోని ఆలయాలకి నూతన ఒర వడి సృష్టించాలని, వారికి అక్కడ ఒక జ్ఞాపిక ఇవ్వాలని స్వామి వారి సంకల్పం నెరవేర్చాలని ప్రతి హిందువు వారి కులాన్ని గౌరవించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమం లో నర్సంపేట శాఖ వికాస తరంగిణి అధ్యక్షులు ఎంవీ కృష్ణా రావు, కార్యదర్శి రంగనాథ స్వామి, కోశాధికారి ఎం.రేణుక, సభ్యులు మల్యాల వినయ్, రాజు కల్పన, తది తరులు పాల్గొన్నారు.

## వైద్య రంగానికి ముప్పు

ప్రజాపక్షం/ నర్సంపేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆసుపత్రుల పరిపాలన బాధ్యతలను నాన్ మెడికల్ అధికారులకు అప్పగించాలని చేసిన ప్రతిపాదనలపై వైద్య వర్గాల్లో తీవ్రమైన అస హనం నెలకొందని, ఈ నిర్ణయం ఆరోగ్య వ్యవస్థ ప్రాథమిక సూత్రా లకు విరుద్ధమని, రోగి సేవల నాణ్యత పై తీవ్రమైన ప్రభావం చూపు తోందని, ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని అఖిలభారత ప్రజా తంత్ర మహిళా సమైక్య (ఏఐపిడబ్ల్యూ) రాష్ట్ర కార్యదర్శి వంగల రాగసుధ అన్నారు. ఈ సందర్భంగా వంగల రాగసుధ మాట్లాడుతూ ఆసుపత్రుల పరిపాలన, వైద్య నిర్ణయాలు, చికిత్స విధానాలు అన్ని వైద్య పరిజ్ఞానంతో ముడిపడి ఉంటాయని, అలాంటి వ్యవహారాలను నాన్ మెడికల్ అధికారుల చేతుల్లో పెట్టడం అనేది రోగి సేవలను ప్రమాదంలోకి నెట్టే నిర్ణయమని, ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇచ్చే ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని పునరాలోచించాలని, నాన్ మెడికల్ అధికారుల చేతుల్లో ఆసుపత్రుల నిర్వహణ ఉంటే వైద్యులు పరిపా లన అధికారాలు కోల్పోతారని, రోగుల సేవలు క్షీణిస్తాయన్నారు.

## ఆన్‌లైన్ ఫౌండేషన్ కోర్సు ప్రారంభం



ప్రజాపక్షం/నర్సంపేట: నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆన్‌లైన్ ఫౌండేషన్ కోర్సు ప్రారంభించినట్లు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌దాస్ అన్నారు. 202526 సంవత్సరమునకు గాను మొత్తము 47 మంది విద్యార్థులు ప్రవేశం పొందడం జరిగింది వీరిలో ఆల్ ఇండియా ర్యాంక్ ఐదుగురు, రాష్ట్ర స్థాయి ర్యాంకు 42 మంది విద్యార్థులు ప్రవేశం పొందడం జరిగిందని, వీరికి సోమవారం నుండి ఫౌండేషన్ కోర్సు ప్రారంభించడం జరిగిందని, ఆఫ్‌లైన్ క్లాస్‌లను ఈనెల 23 కళాశాలలో ప్రకటించడం జరుగుతుందని తెలిపారు.